COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 25 ఆగష్టు, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేస్తూ ఉపాధి కోల్పోయిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ...**

**ఆర్యా!**

కార్పొరేట్ సంస్థలతో సహా ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది కోవిడ్ కారణంగా ఉపాధి కోల్పోయారు. మార్చి, ఏప్రిల్ నెలలో పని చేయలేదు కాబట్టి వేతనాలు ఇవ్వలేమని ప్రయివేటు యాజమాన్యాలు వీరికి అన్యాయం చేశాయి. ఏప్రిల్ అనంతరం ఆగష్టు వరకు 5 మాసాలు కూడా కలిపితే 7 మాసాలు ఏ రకమైన వేతనం లేక కటిక దరిద్రాన్ని అనుభవించాల్సి వస్తోంది. ప్రయివేటు రంగంలో పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, డిగ్రీ, పి.జి.కళాశాలలు, ఐటిఐ పాలిటెక్నిక్, బిఈడి, డిఈడి, ఇంజనీరింగ్ ఫార్మసీ, లాంటి వృత్తి విద్యా సంస్థలు, ప్రయివేటు డీమ్డ్ యూనివర్శిటీల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది వీళ్ళందరూ కలిసి 5 లక్షల మంది తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్పొరేట్ కాలేజీలు చైతన్య, నారాయణ లాంటి సంస్థలు అటు తెలంగాణా, ఇటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సహాయ నిధులకు రూ.3 కోట్లు ఇచ్చారు. కానీ మార్చి, ఏప్రిల్ నెలలకు వేతనాలు మాత్రం చెల్లించలేదు.

జూన్ 12వ తేదీన ప్రారంభం కావాల్సిన విద్యా సంవత్సరం సెప్టెంబరు 5కి వాయిదా పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికులు ఆసరా పథకంతో మహిళలు లాంటి తరగతులకు ఎంతో కొంత సహాయం అందించినా ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేసేవారికి మాత్రం అందించలేదు. ప్రయివేటు విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులను అమ్మఒడి పథకంతో ఆదుకున్నట్లే ప్రయివేటు విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బందికి కనీసం నెలకు రూ.10వేలు చొప్పున 5 లక్షల మందికి ఒక సంవత్సరం పాటు ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని కోరుతున్నాము. ప్రభుత్వ రంగ స్కూళ్ళలో ఎంత మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారో అంతమంది ప్రయివేటు విద్యా సంస్థల్లో చదువుకుంటున్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందిని ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి